క్లుప్తంగా

రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం


మాట్లాడుతున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

ఆలేరురూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం మండలంలోని గుండ్లగూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రైతుబంధు ఇవ్వనందుకు విజయోత్సవాలు జరుపుకోవాలా అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పుట్ట మల్లేషం, కర్రె వెంటయ్య, గడ్డమీది రవీందర్, మాజీ సర్పంచ్ ఎసీరెడ్డి మహేందర్‌రెడ్డి, గ్యాదపాక నాగరాజు, శ్రీనివాస్‌గౌడ్, పంతం కృష్ణ, బీసా కృష్ణరాజు, పత్తి వెంకటేష్, కుండే సంపత్, పూల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే ఐఎన్‌టీయూసీ లక్ష్యం

చౌటుప్పల్ : కార్మికుల సంక్షేమమే ఐఎన్‌టీయూసీ లక్ష్యమని ఐఎన్‌టీయూసీ జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎరగాని నాగన్న అన్నారు. పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో సోమవారం భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌కె.ఐడేసాబ్, చౌటుప్పల్ బ్లాక్ అధ్యక్షుడు శామకూర రాజయ్య, డివిజన్ అధ్యక్షుడు లగ్గోని వెంకటేశం, మండల అధ్యక్షుడు చామట్ల శ్రీనివాస్, నారాయణపురం అధ్యక్షుడు చెక్క నర్సింహ ఆపాల్గొన్నారు.

కక్కిరేణిలో రక్తదాన శిబిరం

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి గ్రామంలో కన్నెబోయిన నవీన్‌యాదవ్ జ్ఞాపకార్థం ఆ గ్రామ యువకుల ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన జగన్, పిట్ట రాంరెడ్డి, మదూరి సోమేశ్వర్‌రావు, వేముల సైదులు, దయాకర్, అనిల్, బోడ సైదులు, మాంద్ర విష్ణు, పాపని జయప్రకాష్, గుండెపురి విష్ణు, బాసాని మహేష్, మర్రి నరేష్, కృష్ణ, రాకేష్, విష్ణు, నవీన్, శివకుమార్, నవీన్, రమేష్, నరేందర్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

వలిగొండ : మండలంలోని గోకారం, జాలుకాల్వ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయంత్, పంచాయతీ కార్యదర్శి సాయి కుమార్, ప్రధానోపాధ్యాయులు నగేష్, లింగయ్య, ఉపాధ్యాయులు, దివీస్ ప్రతినిధులు సాయి కృష్ణ, వంశీ కృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

డ్రెయినేజీ పనుల పరిశీలన

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని సర్వీస్‌రోడ్ల వెంట నూతనంగా నిర్మిస్తున్న డ్రెయినేజీ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, హైవే అథారిటీ ప్రాజెక్ట్ మేనేజర్ భీంసేన్ చౌదరి, మేనేజర్ సంజీవ పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని డ్రెయినేజీ నిర్మించాలని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులకు సూచించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహ రెడ్డి, ఇరిగేషన్ డీఈ రాజవర్ధన్‌రెడ్డి, తహసీల్దార్ హరికృష్ణ, కౌన్సిలర్ బండమీది మల్లేష్, పబ్బు రాజుగౌడ్, రమేష్‌గౌడ్, పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను సోమవారం మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, పబ్లిక్ హెల్త్ ఏఈ సురేష్ పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, నాయకులు లక్ష్మీనర్సింహ రెడ్డి తదితరులు ఉన్నారు.

బెల్టు షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవు

చౌటుప్పల్ రూరల్: బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ల మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పంతంగి గ్రామంలో నిర్వహిస్తున్న బెల్ట్‌షాపులపై దాడులు చేశారు. అక్రమంగా మద్యం అమ్ముతున్న బోయ దానయ్య కిరాణం షాపులో, ఇంట్లో తనిఖీ నిర్వహించి బీర్ సీసాలు,లిక్కర్ బాటిళ్లు ,కొమ్మగోని సత్తయ్య హోటల్‌లో 18లిక్కర్ బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. తనిఖీల్లో చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్, ఎస్ఐ కె.యాదగిరి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లయ్ గోదాం తనిఖీ

మోత్కూరు : మండల కేంద్రంలోని సివిల్ సప్‌లై గోదాంను సోమవారం సివిల్ సప్లయ్ జిల్లా అధికారి కె.వనజాత తనిఖీ చేశారు. సందర్శించారు. ఈ సందర్భంగా గోదాంలో ఉన్న రేషన్ డీలర్ల బియ్యం, మధ్యాహ్న భోజనానికి సరఫరా చేసే బియ్యాన్ని పరిశీలించారు. గోదాం నుంచి రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా చేసే లారీలకు జీపీఆర్ సిస్టమ్ ఖచ్చితంగా మెయింటెన్ చేయాలన్నారు. ఆమె వెంట ఏసీఎస్‌వో రోజారాణి, గోదాం ఇన్‌చార్జ్ ఎం.డి.లాయక్‌అలీ, డెప్యూటీ తహసీల్దార్ నరసింహారెడ్డి, గిర్దావార్ వంశీ, గోదాం సిబ్బంది బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆ రెండు కుటుంబాలపై 'డంబెల్'

- డంబెల్ ఆకారంలో రీజనల్ రింగ్‌రోడ్డు జంక్షన్ ఏర్పాటు
- జంక్షన్ కారణంగా 70ఎకరాలు కోల్పోతున్న జాల, గుండెబోయిన కుటుంబీకులు
- ఉన్న భూమంతా పోతుండడంతో భవిష్యత్ తరాల జీవనం ప్రశ్నార్థకం
- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు


ట్రిపుల్‌ఆర్ జంక్షన్ ఏర్పాటు చేయనున్న ప్రాంతం

చౌటుప్పల్ : గత ఐదు తరాలుగా వారు తమ పూర్వికుల నుంచి సంక్రమించిన భూములనే నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. ఇటీవల ట్రిపుల్ ఆర్ జంక్షన్ వారి కుటుంబాలపై పిడుగులా పడింది. వారికి ఉన్న భూముల మీదుగానే రోడ్డుతో పాటు డంబెల్ ఆకారంలో జంక్షన్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఆ రెండు కుటుంబాలకు చెందిన వారి భూములు పూర్తిగా జంక్షన్‌లోకే వెళ్లనున్నాయి.

జంక్షన్ డిజైన్ మారడంతో..

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో హైదరాబాద్-విజయవాడ 65వ నంబర్ జాతీయ రహదారిపై భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా భారీ జంక్షన్ నిర్మించనున్నారు. ఇందులో భాగంగా భూసేకరణ చేపట్టారు. మొదట జంక్షన్ వద్ద చౌటుప్పల్, లింగోజిగూడెం, తంగడపల్లి రెవెన్యూ పరిధిలో 78ఎకరాలను సేకరించాలని నిర్ణయించారు. ఆ తర్వాత అలైన్‌మెంట్ మారడంతో జంక్షన్ డిజైన్ మారింది. గతంలో వృత్తాకారంలో జంక్షన్ ఉండగా..తాజాగా డంబెల్ ఆకారంలోకి మారింది. దీంతో అక్కడ అదనంగా మరో 103ఎకరాలను సేకరించేందుకు పెగ్ మార్కింగ్(హద్దులు) వేశారు. డంబెల్ వచ్చే ప్రాంతంలో దక్షిణం వైపున సేకరించాల్సిన భూమి సుమారుగా వంద ఎకరాలు ఉండగా అందులో జాల, గుండెబోయిన కుటుంబీకులదే 70ఎకరాలు ఉంది. వీరికి మొదట్లో రోడ్డు నిర్మాణంలో కొంత కోల్పోయినా మరికొంత భూమి మిగిలేది. కానీ ప్రస్తుతం మారిన అలైన్‌మెంట్‌తో ఆ రెండు కుటుంబాలకు చెందిన వారు పూర్తిగా భూమిని కోల్పోతున్నారు. మరో 10ఎకరాలు ఉన్న అది అసైండ్ పట్టాగా ఉందని బాధితులు వాపోతున్నారు. ఎకరం భూమి బహిరంగ మార్కెట్‌లో రూ. 3కోట్లు పలుకుతుండగా ప్రభుత్వం రూ.40లక్షల వరకే పరిహారం చెల్లించనుందని దీంతో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని బాధిత కుటుంబాలు వేడుకుంటున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి



తరతరాలుగా వస్తున్న భూములను కాపాడుకుంటూ పంటలు పండించుకొని జీవనం సాగిస్తున్నాం. డంబెల్ జంక్షన్ ఏర్పాటు కారణంగా నాకున్న నాలుగు ఎకరాలు కోల్పోతున్నాం. బహిరంగ మార్కెట్‌లో ఉన్న రేటు ప్రకారంగా పరిహారం చెల్లించకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నాం. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నాం.

– జాల జగన్, రైతు

ఐదు ఎకరాలు కోల్పోతున్నాం



ట్రిపుల్‌ఆర్ జంక్షన్ కారణంగా మా ఐదు ఎకరాల భూమిని కోల్పోతున్నాం. గతంలో రూపొందించిన అలైన్‌మెంట్‌తో ఇంతటి నష్టం లేకుండేది. కేవలం డంబెల్ ఆకారంలో రోడ్డు నిర్మాణం కారణంగా తాము భూమినంతా కోల్పోయి రోడ్డున పడాల్సిన దుస్థితి ఏర్పడింది. భూమినే నమ్ముని జీవనం సాగిస్తున్న తాము రానున్న రోజుల్లో ఎలా బతకాలో తెలియడంలేదు.

– గుండెబోయిన యాదమ్మ, రైతు

రిటైర్డ్ జడ్జితో కమిటీ వేయాలి



అభివృద్ధి పేరిట రైతుల నుంచి భూములు తీసుకుంటున్న ప్రభుత్వాలు పరిహారం చెల్లించే విషయంలో మాత్రం రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయి. నష్ట పరిహారం చెల్లింపు కోసం ప్రభుత్వం రిటైర్డ్ జడ్జితో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి. బహిరంగ మార్కెట్‌లో ఉన్న ధరలకు అనుగుణంగా నిర్వాసితులకు అన్యాయం జరగకుండా పరిహారం చెల్లించాలి.

– జాల జంగయ్య, రైతు

అన్యాయం చేయొద్దు



అభివృద్ధి పేరిట అటవీ శాఖ వద్ద ప్రభుత్వం భూమిని సేరించిన పక్షంలో ప్రభుత్వం రెండింతల భూమిని కేటాయిస్తుంది. మరి అదే రైతుకు ఇచ్చేందుకు ఎందుకు వెనుకడుగు వేస్తుందో అర్థం కావడంలేదు. భూమికి భూమి కేటాయించిన తర్వాత రోడ్డు కోసం తమ భూములు తీసుకోవాలి. తరతరాలుగా భూములనే నమ్ముకొని జీవనం సాగిస్తున్న తమకు అన్యాయం చేయొద్దు.

– గుండెబోయిన సత్యనారాయణ, రైతు

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి


గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి : విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందజేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మీకంగా తనిఖీ చేశారు. పాఠశాలలో వంట గదిని, మూత్రశాలలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన భోజనం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించడంలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. అనంతరం పట్టణంలోని ముస్లిం మైనార్టీ షాదీఖానాను సందర్శించి మరమ్మతులకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవెజ్ చిస్తీ, పార్టీ నాయకులు పోత్నక్ ప్రమోద్‌కుమార్, పట్టణ కమిటి అధ్యక్షుడు కూర వెంకటేశం, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ తదితరులు ఉన్నారు.

భూమికి బదులు భూమి ఇవ్వాలి

భువనగిరిటౌన్ : గౌరెల్లి-భద్రాచలం రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులందరికీ భూమికి బదులు భూమి లేదా ఎకరానికి మూడు కోట్ల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ సోమవారం భూ నిర్వాసితుల సంఘం, తెలంగాణ రైతు సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కలెక్టరేట్‌కు వచ్చిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డికి వినతి ప్రతం అందజేశారు. అభివృద్ధి, పరిశ్రమలు, ప్రాజెక్టుల పేరుతో పంట పొలాలను తీసుకోవడం దారుణమన్నారు. రైతుల నుంచి తీసుకుంటున్న భూమికి నష్ట పరిహారం చెల్లించే విషయంలో ప్రభుత్వ వైఖరి దారుణంగా ఉందన్నారు. కార్యక్రమంలో గూడూరు బుచ్చిరెడ్డి, మల్ల రవీందర్, భీమిరెడ్డి నరేందర్ రెడ్డి, మామిళ్ల యాదయ్య, డేగల కిష్టయ్య గాధగోని మల్లేష్, వారాల శేఖర్ రెడ్డి, ఉడతల రాందాస్, మధు, కోట రంగారెడ్డి, భూపాల్ రెడ్డి, లింగస్వామి, లక్ష్మారెడ్డి, వెంకటేశం, జంగారెడ్డి, గోవర్ధన్, రాములు, పద్మ, లక్ష్మమ్మ, విజయ రెడ్డి, ప్రసన్న లక్ష్మి, కిష్టయ్య, సాయిలు, నరసింహ, పర్వతాలు, మహిపాల్ రెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

భువనగిరిటౌన్ : జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య, సెక్యూరిటీ గార్డ్సులకు రావాల్సిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేశారు. సోమవారం పెండింగ్ వేతనాలు చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ హనుమంత రావు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులు సులోచన, భారతమ్మ, నాగరాణి, లలిత, లక్ష్మయ్య, విజయలక్ష్మి, మమత, సురేఖ, పద్మ, రేణుక, లక్ష్మి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణులను ఆదుకోవాలి

ఆత్మకూరు(ఎం): నాయీబ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలని నాయీబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు బొల్లెపల్లి శ్రీహరి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో బలరామ్, దుర్గయ్య, కృష్ణ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

చేనేత సంక్షేమ అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న శాంతికుమార్

మోత్కూరు : చేనేత కార్మికుల సంక్షేమ అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మోత్కూరులోని పద్మశాలీ కాలనీ వర్క్‌షెడ్‌లో చేనేత కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 10న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే చేనేత పడుగు పేకల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ముశం నరహరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కూరపాటి రాములు, జెల్ది రాములు, మహేశ్వరం వెంకటేశ్వర్లు, పోచం భిక్షపతి, కన్నయ్య, సత్యనారాయణ, వంగరి బుగ్గ రాములు, ప్రసాద్ పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

గుండాల : చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతికుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 10న చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన చేనేత పడుగు పేకల ఆత్మీయ సదస్సును జయప్రదం చేయాలని కోరారు.కార్యక్రమంలో చైర్మన్ దుడుక ఉప్పలయ్య, యాదగిరి, సత్యనారాయణ, మధు, యాదగిరి, రమేష్ పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

ఆలేరురూరల్ : ఈ నెల 10న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న చేనేత కార్మికుల ఆతీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతికుమార్ అన్నారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఆసంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముషం నరహరి, బోడ ఆంజనేయులు, చింతకింది మురళి, గట్టు రాజు, మెరుగు శ్రీధర్, గుజ్జ అశోక్, కృష్ణమూర్తి పెంటయ్య పాల్గొన్నారు.

సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదన విరమించుకోవాలి


నిరసన తెలుపుతున్న అఖిలపక్షం నాయకులు

రామన్నపేట : సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదనను విరమించుకోవాలని పర్యావరణ పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ జెల్లెల పెంటయ్య, కో కన్వీనర్ ఎండీ రెహన్ డిమాండ్ చేశారు. మండలంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయొద్దని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలో అఖిల పక్షం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం, కాలుష్య నియంత్రణ మండలివారు సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదనను ఉపసంహరించుకున్నట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. లాజిస్టిక్ పార్కు పేరుతో పనులు ప్రారంభిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధపార్టీల నాయకులు సాల్వేరు అశోక్, బొడ్డుపల్లి వెంకటేశం, వనం చంద్రశేఖర్, జెల్ల వెంకటేశం, ఎండీ జమీరొద్దిన్, కందుల హన్మంత్, ఫజల్‌బేగ్, పున్న వెంకటేశం, ఎస్‌కే చాంద్, నకిరేకంటి నరేందర్, నాజర్, సోములు, శివ, ఆముద లక్ష్మన్, మునుకుంట్ల లెనిన్, ఆదిమల్లేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

భువనగిరి : పట్టణంలోని కేజీబీవీలో అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ సీహెచ్ సంతోషి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గణితం సబ్జెక్టు బోధించేందుకు అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు పీజీలో గణితం, బీఈడీ అర్హత కలిగి ఉండలన్నారు. అసక్తి అర్హత కలిగిన వారు ఈ నెల 4వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ధ్రువీకరణ పత్రాలు జతచేసి దరఖాస్తులను అందజేయాలని కోరారు.

పీఈటీ పోస్టుకు..

గుండాల : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న పీఈటీ పోస్టుకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎస్‌వో విజయలక్ష్మి కోరారు. అభ్యర్థులు డిగ్రీ, బీపీఈడీ చేసి జిల్లా వాసులై ఉండాలన్నారు. అర్హత కలిగిన అభ్యర్థుల దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడితే సహించేది లేదు

చౌటుప్పల్ : ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడితే సహించే ప్రసక్తేలేదని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి అన్నారు. పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో దళిత సంఘాలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు బోయ రామచంద్రం, దేవేందర్, ఊదరి వెంకటేశం, అల్మాసిపేట కిష్టయ్య, బక్క శ్రీనాథ్, గుడ్డేటి యాదయ్య, బండమీది మల్లేష్, బద్రి లింగయ్య, ఊదరి శ్యాం, ఆరుట్ల లింగస్వామి, తూర్పింటి రవి, సుక్క అర్జున్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

పాలమాకుల అంజయ్యకు నివాళి

చౌటుప్పల్ రూరల్: మండలం జైకెసారం గ్రామంలో సీపీఎం నాయకుడు ,మాజీ సర్పంచ్ పాలమాకుల అంజయ్య వర్థంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ పాషా,బండార్లు కృష్ణారెడ్డి, నాయకులు రాగీరు కిష్టయ్య,'చీరిక సంజీవరెడ్డి, పల్లె మధుకృష్ణ, బోదాసు వెంకటేష్, పోట్ట శ్రీనివాస్, లింగస్వామి, నరేష్ చంద్రయ్య, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

టగ్ ఆఫ్ వార్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా యాదయ్య

మోత్కూరు : టగ్ ఆఫ్ వార్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మోత్కూరుకు చెందిన ఎం.యాదయ్య ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ఆదివారం జరిగిన టగ్ ఆఫ్ వార్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనట్లు సోమవారం స్థానిక విలేకరులకు ఆయన తెలిపారు.

వేతనాలు చెల్లించాలని వినతి

ఆత్మకూరు(ఎం): గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలని కోరుతూ పల్లెర్ల గ్రామ పంచాయతీ కార్మికులు సోమవారం ఎంపీడీఓ రాములు నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామ పంచాయతీ కార్మికులు నోముల స్వామి, పద్మ, యాదయ్య, శ్రీకాంత్, రామనర్సయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు బీమా సౌకర్యం కల్పించాలి

బొమ్మలరామారం : ఉపాధి హామీ కూలీలకు బీమా సౌకర్యం కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఎడిజర్ల సాయిలు డిమాండ్ చేశారు.మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో సోమవారం జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్, బద్దకొండ భారతమ్మ, బుడుమ సంధ్య, బొమ్మారపు నాగమణి, యాట మౌనిక, గుజ్జ లక్ష్మి, పూలమ్మ, పద్మ భద్రయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలం


వలిగొండలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు


భూదాన్‌పోచంపల్లి : బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ మాయ దశరథ

వలిగొండ : ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయకుండా ప్రభుత్వం విజయోత్సవాలు నిర్వహించడాన్ని నిరసిస్తూ సోమవారం మండల కేంద్రంలోని రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయం నుంచి వెల్వర్తి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బోళ్ల సుదర్శన్, పనుమటి జగన్మోహన్ రెడ్డి, దాసరి మల్లేశం, చందా మహేందర్ గుప్తా, కొప్పుల యాదిరెడ్డి, సి ఎన్ రెడ్డి, బందారపు లింగ స్వామీ, సత్తయ్య, శ్రీరాములు, మత్స్యగిరి, అశోక్ రెడ్డి, సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు ఏలే చంద్రశేఖర్ అన్నారు. సోమవారం పట్టణకేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు డబ్బీకార్ సాహేష్, జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్నం శివకుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, కిసాన్‌మోర్చ రాష్ట్ర అధికారప్రతినిధి సుర్కంటి రంగారెడ్డి, నాయకులు గంజి బస్వలింగం, మేకల చొక్కారెడ్డి, గోదాసు లింగస్వామి, తండ రమేశ్, ప్రభాకర్, సీత లక్ష్మన్, వనం వెంకటేశం, అంజి, సత్యం పాల్గొన్నారు.

క్రమశిక్షణకు మారుపేరు ఆర్‌ఎస్‌ఎస్


మాట్లాడుతున్న ప్రగడ శ్రీధర్

ఆలేరురూరల్ : క్రమశిక్షణకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మారుపేరులాంటిందని ఆర్‌ఎస్‌ఎస్ నల్లగొండ విభాగ్ కార్యవాహక మంత్రి ప్రగడ శ్రీధర్ అన్నారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయంలో ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. హిందూ సంఘటన, దేశ రక్షణ, సామాజిక లక్ష్యాలుగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పని చేస్తుందన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ అంటే గిట్టని సంస్థలు ఎన్ని ఆటంకాలు సృష్టించిన వాటిని అధిగమించి తన కార్యకలాపాలను నిరాటకంగా కొనసాగిస్తుందని దీమా వ్యక్తం చేశారు. అంతకుముందు ఆర్‌ఎస్‌ఎస్ సభ్యులు పట్టణ వీధుల్లో స్వయం సేవకులతో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండిరాజుల శంకర్, కమటం రమేష్, కటకం లక్ష్మణ్, కుండె మధు, ఆదర్శ్, చిరిగె శ్రీనివాస్, కుమార్, బడుగు జాహంగీర్, శంకర్, రమేష్, సుభాష్, తోట మల్లయ్య, జోగిరెడ్డి, శివకుమార్ పాల్గొన్నారు.

ఓపెన్ టెండర్ ద్వారా దుకాణాలు కేటాయించాలి


మాట్లాడుతున్న పాపట్ల నరహరి

యాదగిరిగుట్ట: ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన యాదగిరిగుట్ట కొండపై ఓపెన్ టెండర్ ద్వారా దుకాణాలు కేటాయించాలని బీఆర్‌ఎస్ పట్టణ సెక్రటరీ పాపట్ల నరహరి డిమాండ్ చేశారు. యాదగిరిగుట్ట పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలయ ఈఓ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా పని చేస్తూ ఇష్టా రాజ్యంగా దుకాణాలను కేటాయిస్తున్నారని ఆరోపించారు. వైకుంఠద్వారం వద్ద గిరి ప్రదక్షిణ రోడ్డులో, మెట్ల మార్గంలో టీ, స్నాక్ స్టాల్ ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన ఆ దుకాణాన్ని వెంటనే తొలగించాలన్నారు. కొండపైన మరో 14 దుకాణాలు తీసుకువస్తున్నారని ఆ దుకాణాలకు ఓపెన్ టెండర్ ద్వారా కేటాయించాలన్నారు. సమావేశంలో యూత్ అధ్యక్షులు ముక్కెర్ల సతీష్, నాయకులు అంకం నర్సింహ, పాండవుల భాస్కర్, వాసం రమేష్, దండేబోయిన వీరేశం, యాకూబ్, గ్యాదపాక క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

యాదగిరిగుట్ట: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా సోమవారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని గాంధీనగర్, పాతగుట్టకు వెళ్లే దారిలో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. అనంతరం అక్కడ ముగ్గులు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అరుణ రాజేష్, శానిటరి ఇన్‌స్పెక్టర్ దండు కిరణ్‌బాబు, సిబ్బంది ఇస్తారి, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

మోత్కూరు : ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పలు చోట్ల పేరుకుపోయిన చెత్తను సోమవారం మున్సిపల్ సిబ్బంది తొలిగించారు. అక్కడ మరోసారి చెత్త వేయకుండా ముగ్గులు వశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజలు ఎక్కడ పడితే అక్కడ చెత్త పారబోయవద్దన్నారు. తమ ఇళ్ల ముందుకు వచ్చే చెత్త వాహనాలకు, సిబ్బందికి చెత్త అందజేయాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వీరస్వామి, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన మార్కెట్ చైర్‌పర్సన్ విమల


మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మార్కెట్ చైర్‌పర్సన్ విమల వెంకటేశ్వర్లు

మోత్కూరు : మోత్కూరు మార్కెట్ చైర్‌పర్సన్ నియామకమైన నూనెముంతల విమల వెంకటేశ్వర్లు సోమవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యతో కలిసి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, గుండాల మాజీ ఎంపీపీ ద్యాప కృష్ణారెడ్డి, గుండాల సింగిల్ విండో చైర్మన్ లింగాల భిక్షం, మార్కెట్ మాజీ డైరెక్టర్ ఏలూరి రాంరెడ్డి, ఈరసరపు యాదగిరి పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

శివ కేశవులకు సంప్రదాయ పూజలు

యాదగిరిగుట్ట : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీపర్వత వర్ధిని సమేత రామలింగేశ్వరస్వామి క్షేత్రం సోమవారం విశేష పూజలు చేపట్టారు. స్వామివారికి ఇష్టమైన రోజు కావడంతో రుద్రాభిషేకం, బిల్వార్చనలు, మండపంలో స్పటిక లింగానికి పూజలు నిర్వహించారు. అదే విధంగా ప్రధానాలయంలో సంప్రదాయ పూజలు కొనసాగాయి. వేకువజా మున సుప్రభాత సేవ చేపట్టిన అర్చకులు.. గర్భాలయంలోని స్వయంభూ, ప్రతిష్టా అలంకారమూర్తులకు నిజాభిషేకం, తులసీ అర్చన చేశారు. అనంతరం ఆలయ ప్రథమ ప్రాకార మండపం, ము ఖమండపంలో శ్రీసుదర్శన నారసింహ హోమం, గజవాహన సేవ, నిత్యకల్యాణం, జోడు సేవోత్సవం నిర్వహించారు. రాత్రి స్వామివారికి శయనోత్సవం చేసి ఆలయాన్ని ద్వారబంధనం చేశారు.

'గురుకుల బాట' ను అడ్డుకోవడం సరికాదు

బొమ్మలరామారం : బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు చేపట్టిన గురుకుల బాటను అడ్డుకోవడం సరికాదని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు అన్నారు. సోమవారం మండలంలోని చీకటిమామిడి గ్రామంలో గల మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాలను సందర్శించేందుకు వెళ్లిన బీఆర్‌ఎస్వీ బృందాన్ని పాఠశాల అధికారులు లోనికి అనుమతించలేదు. వైఫల్యాలు బయటకొస్తాయనే భయంతోనే గురుకుల విద్యార్థులను కలవనివ్వడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ గూదె బాల్ నర్సింహ, కుషంగల సత్యనారాయణ, గౌడుగు చంద్రమౌళి, గణేష్, పూడూరి నవీన్‌గౌడ్, కట్టా శ్రీకాంత్ గౌడ్,బట్కీరు బీరప్ప పాల్గొన్నారు.

కూరెళ్ల విఠలాచార్యకు సన్మానం

రామన్నపేట : పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యను రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ విద్యార్థులు పఠనాసక్తిని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో కళా శాల ప్రిన్సిపాల్ బుంగ సంజీవ, అధ్యాపకులు ప్రసూనాదేవి, వెంకట్‌రెడ్డి, జానయ్య, నరసింహారావు, పరశురాం, శ్రవన్, నిర్మల, రాజేశ్వరి, కవిత, ఉమారాణి, కరుణ, నాగమణి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన చేనేత నాయకులు

భూదాన్‌పోచంపల్లి : మండలానికి చెందిన పలువురు చేనేత నాయకులు సోమవారం సఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన చేనేత పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలేదని, చేనేత సమస్యలపై పోరాటాలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆమెకు రాట్నం బహూకరించారు. ఈ కార్యక్రమంలో చింతకింది కిరణ్, మంగళపల్లి శ్రీహరి, శ్యామ్, ప్రభాకర్ పాల్గొన్నారు.